సాక్షి
కర్నూలు
బుధవారం : 21 : మే : 2025



అలరించిన నృత్య ప్రదర్శన

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల ఆలయ నిత్య కళావేది కపై మంగళవారం కర్ణాటక రాష్ట్రం బెంగ ఊరుకు చెందిన నర్తన నృత్య అకాడమీ వారి భరతనాట్య ప్రదర్శన ఆకట్టుకుంది.



ప్రారంభానికి ముందే శిథిల'బడి'

అధికారుల అలసత్వం.. కాంట్రాక్టర్ల అవినీతి దాహం వెరసి ఆదర్శ పాఠశాల నిర్మాణంపై నీలినీ డలు కమ్ముకున్నాయి. పనుల్లో నాణ్యత కొరవడి చేసిన పనులు పగుళ్లు బారుతున్నాయి. 8లో▸



ఏఓ పోస్టులకు వేలం?

కల్లూరు, ఆదోని మండలాల వ్యవసాయ అధికారి పోస్టుల కోసం డిమాండ్ పెరగడంతో కూటమి నేత లు ఎవరు ఎక్కువ సమర్పించుకుంటే వారికేనంటూ బేరం పెడుతున్నట్లు సమాచారం. 8లో▸

న్యూస్‌రీల్

డీఈఓ ఆఫీస్ ముట్టడి వాయిదా

కర్నూలు సిటీ: ఉపాధ్యాయుల ఐక్య వేదిక బుధవారం చేపట్టనున్న డీఈఓ ఆఫీస్ ముట్టడి వాయిదా పడింది. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోనశశిధర్‌తో జరిగిన ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో ఆర్థికపరమైన అం శాలు కాకుండా ఇతర ప్రతిపాదనలకు విద్యాశాఖ ఉన్నతాధికారులు అంగీకరించినట్లు ఐక్య వేదిక నాయకులు మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ముట్టడి నిర్ణ యాన్ని వాయిదా వేశామన్నారు.

ఐఐటీ/నీట్ అకాడమీ ప్రవేశాలకు 25న పరీక్ష

కర్నూలు(అర్బన్): 2025–26 విద్యా సంవ త్సరానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటీ/నీట్ అకాడమీల్లో ప్రవేశానికి రెండవ దశ పరీక్షకు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఐ.శ్రీదేవి తెలిపారు. మొదటి దశ ప్రవేశ పరీక్షకు హాజరైన అభ్యర్థుల్లో 1:3 నిష్పత్తిలో ఎంపిక చేసినట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఎంపికైన అభ్యర్థులకు సమాచారం ఎస్ ఎంఎస్ రూపంలో పంపించామన్నారు. చిన్న టేకూరు కేంద్రానికి కేటాయించిన అభ్యర్థులు తాజాగా డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్ లేదా పాత హాల్‌టికెట్‌తో ఈ నెల 25న ఉదయం 11 గంటల్లోపు హాజరు కావాలన్నారు. వీరికి 50 మార్కులకు రాత పరీక్ష ఉంటుందని, పరీక్ష సమయం ఉదయం 11.30 నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు నిర్వహిస్తామన్నారు. మరింత సమాచారం కోసం http://apbragcet.apcfss.in వెబ్‌సైట్‌ను సం దర్శించాలని డీసీఓ కోరారు.

మైనారిటీలకు సబ్సిడీ రుణాలు

- దరఖాస్తుకు ఈ నెల 25 ఆఖరు

కర్నూలు(అర్బన్): ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మైనారిటీ, క్రిష్టియన్ వర్గాల ప్రజలు సబ్సిడీ రుణాలకు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ కార్పొరేషన్ ఈడీ ఎస్.సబీహా పర్వీన్ తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మైనారిటీ వర్గాలకు చెందిన వారికి రూ. లక్ష నుంచి రూ.8 లక్షల వరకు, క్రిష్టియన్ మైనారిటీలకు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణాలను అంది స్తామన్నారు. దరఖాస్తు చేసుకొని ఎంపికై న వారికి 50 శాతం సబ్సిడీ మంజూరవుతుంద న్నారు. అర్హులు తమ వివరాలను (https://apobmms.apcfss.in) వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివ రాలకు ఈడీ, మైనారిటీ కార్పొరేషన్ కార్యాల యంలో, లేదా 9848864449, 9440822219 నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

కేజీబీవీల్లో మూడు విడతల్లో సీట్ల కేటాయింపు

కర్నూలు సిటీ: జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో 6, 7, 8, 9, 11 తర గతుల్లో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకున్న విద్యా ర్థులకు మూడు విడతల్లో సీట్లు కేటాయించి నట్లు డీఈఓ, సమగ్ర శిక్ష అదనపు కో–ఆర్డినే టర్ ఎస్.శామ్యూల్ పాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన విద్యా ర్థుల నుంచి ఆయా కేజీబీవీల ప్రిన్సిపాళ్లు సర్టిఫికెట్లు తెప్పించుకుని నిర్ధారించుకున్నార న్నారు. 6నుంచి 9వ తరగతి వరకు అన్ని సీట్లు భర్తీ అయ్యాయన్నారు. ఇంటర్మీడియేట్ ఫస్ట్ ఇయర్ బైపీసీ గ్రూప్‌లో 73 సీట్లు, ఎంపీసీలో 191 సీట్లు, ఎంఈసీలో 18 సీట్లు, ఒకేషనల్ గ్రూప్‌లో 79 సీట్లు ఖాళీ ఉన్నట్లు డీఈఓ వెల్ల డించారు.

గోరుకల్లు కట్ట పనులకు ప్రణాళిక రూపొందించండి



కుంగిన కట్టను పరిశీలిస్తున్న ఎస్ఈ పునర్ధనరెడ్డి

పాణ్యం: గోరుకల్లు కట్ట కుంగిన ప్రదేశంలో త్వరగా పనులు చేసేందుకు ప్రణాళికలు రూ పొందించాలని ఎస్సార్బీసీ ఎస్ఈ పునర్ధనరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన గోరు కల్లు కట్ట కుంగిన ప్రదేశాన్ని పరిశీలించి మాట్లా డారు. ఇటీవల ఎక్స్‌ఫర్ట్ కమిటీ సభ్యు లు గోరుకల్లును సందర్శించారని చెప్పారు. జలాశ యంలో 3.5 టీఎంసీల నీరు ఉండడంతో పనులు చేసేందుకు వీలుపడదన్నారు. నీటి నిల్వను తగ్గించడంపై ఉన్నతాధికారుల నుం చి ఆదేశాలు రావాల్సి ఉందన్నారు. రివిట్‌మెం ట్ పనులు పూర్తి చేస్తేనే గోరుకల్లు రిజర్వాయ ర్‌లో వరదనీటిని నిల్వ చేసేందుకు వీలుంటుం దన్నారు. కార్యక్రమంలో ఈఈ సుభకుమార్, డీఈఈలు జ్యోతి, గీతారాణి, శివప్రసాద్, ఏఈఈలు పాల్గొన్నారు.

పంచాయతీలకు గ్రేడ్లు

ఆదాయం, జనాభా ఆధారంగా పునర్ వర్గీకరణ

- 10 వేల జనాభా పైబడి/రూ.కోటి వార్షిక ఆదాయం ఉంటే స్పెషల్ గ్రేడ్ గుర్తింపు
- స్పెషల్ గ్రేడ్ పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీఓలు
- ఇక గ్రేడ్–1 పంచాయతీలుగా మండల కేంద్రాలు
- జిల్లా కలెక్టర్ ద్వారా పీఆర్అండ్ఆర్‌డీకి ప్రతిపాదనలు



కర్నూలు(అర్బన్): జిల్లాలో గ్రామ పంచాయతీల పునర్‌వర్గీకరణ దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ప్రస్తుతం జిల్లాలోని మొత్తం 484 గ్రామ పంచాయతీలను గ్రేడ్లుగా విభజించనున్నారు. ఈ నేపథ్యంలోనే 10వేలకు పైగా జనాభా/రూ.కోటి వార్షిక ఆదాయం ఉన్న గ్రామ పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ గ్రామ పంచాయతీలుగా గుర్తించను న్నారు. ఈ పంచాయతీలకు ప్రస్తుతం ఉన్న పం చాయతీ కార్యదర్శి స్థానంలో డిప్యూటీ ఎంపీడీఓకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించనున్నారు. ఇప్పటి వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న ఈఓఆర్‌డీలను ఇటీ వలే ప్రభుత్వం డిప్యూటీ ఎంపీడీఓలుగా గుర్తించిన విషయం తెలిసిందే. స్పెషల్ గ్రేడ్ గ్రామ పంచాయ తీతో పాటు గ్రేడ్ 1, 2, 3 గ్రామ పంచాయతీలుగా వర్గీకరించనున్నారు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో స్పెషల్ గ్రేడ్ కింద 19, గ్రేడ్–1గా 91, గ్రేడ్–2గా 181, గ్రేడ్–3గా 193 గ్రామ పంచాయతీలను వర్గీ కరించనున్నారు. సీపీఆర్ కోరిన నేపథ్యంలో జనాభా, ఆయా గ్రామ పంచాయతీల ఆదాయాన్ని పరిగణ నలోకి తీసుకొని వర్గీకరించిన ఈ ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ ద్వారా పీఆర్అండ్ఆర్‌డీకి పంపుతు న్నారు. ఆమోదం పొందితే జిల్లాలో ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయతీల గ్రేడ్ల స్థానాలు మారనున్నాయి. తద్వారా పంచాయతీ కార్యదర్శుల స్థానాలు కూడా మారే అవకాశం కనిపిస్తోంది. ఆయా గ్రేడ్లకు సంబం ధించిన కార్యదర్శులను సంబంధిత గ్రామ పంచాయ తీలకు నియమించాల్సి ఉంటుంది. అలాగే జిల్లాలోని ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు, కర్నూలు, కల్లూరు మండలాలను మినహాయించి (మున్సిపల్ ప్రాం తాలు అయిన దృష్ట్యా) మిగిలిన అన్ని మండల కేం ద్రాలను గ్రేడ్–1గా గుర్తించనున్నారు.

19 స్పెషల్ గ్రేడ్ పంచాయతీలు



జిల్లాలోని 19 గ్రామ పంచాయతీలను స్పెషల్ గ్రేడ్‌గా గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతిపాదన లను రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖకు పంపుతున్నారు. 10వేలకు పైగా జనా భా/రూ.కోటి వార్షిక ఆదాయం ఉన్న గ్రామ పం చాయతీలను స్పెషల్ గ్రేడ్‌గా ఎంపిక చేశారు.

వీటిలో ఆదోని మండలం మండగిరి, ఆలూరు, సి.బెళగల్ మండలం పోలకల్, గోనెగండ్ల, హొళ గుంద, కోడుమూరు, కోసిగి, కౌతాళం, కర్నూలు మండలం బి.తాండ్రపాడు, పసుపుల, దిన్నెదేవ రపాడు, మద్దికెర, మంత్రాలయం, నందవరం, ఓర్వకల్ మండలం నన్నూరు, పత్తికొండ, వెల్దు ర్తి, ఎమ్మిగనూరు మండలం గుడికల్, కడిమెట్ల గ్రామ పంచాయతీలు ఉన్నాయి. స్పెషల్ గ్రేడ్ పంచాయతీలు మినహా మిగిలిన అన్ని గ్రామ పంచాయతీలను గ్రేడ్ 1, 2, 3గా పునర్ వర్గీకరిం చనున్నారు.

జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు



కమిషనరేట్ ఆఫ్ పంచాయతీరాజ్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామ పం చాయతీలను జనాభా/వార్షిక ఆదాయ వివరాల మేరకు గ్రేడ్ల వారీగా విభజిస్తూ ప్రతిపాదనలను సిద్ధం చేశాం. వీటిని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపుతు న్నాం. జిల్లా నుంచి వెళ్లిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించిన వెంటనే ఆయా గ్రేడ్ల వారీగా కార్యదర్శుల నియామకం ఉంటుంది. ఇప్పటికే గ్రేడ్ల వారీగానే కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. ఇంకా ఎక్కడైనా అవసరమనుకుంటే ఆయా గ్రేడ్లకు సంబంధించిన గ్రామ పంచాయతీలకు అర్హులైన వారిని నియమిస్తాం.

– జి.భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి

గ్రేడ్ల పునర్ వర్గీకరణకు ప్రతిపాదిత అంశాలు

స్పెషల్ గ్రేడ్ పంచాయతీ
10వేల పైబడి జనాభా/రూ.కోటి వార్షిక ఆదాయం

గ్రేడ్–1 పంచాయతీ
4వేల–10వేల మధ్య జనాభా/ రూ.50 లక్షల నుంచి రూ.కోటి మధ్య ఆదాయం

గ్రేడ్–2 పంచాయతీ
2,000–4,000 మధ్య జనాభా

గ్రేడ్–3 పంచాయతీ
2వేల లోపు జనాభా

పదోన్నతులకు మార్గం సుగమం



గ్రామ పంచాయతీల పునర్ వర్గీకరణ ప్రక్రియ పూర్తయితే క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న పం చాయతీ కార్యదర్శులకు పదోన్నతులు లభించ నున్నాయి. ప్రస్తుతం గ్రామ పంచాయతీలను గ్రేడ్–1, 2, 3 పంచాయతీలుగా గుర్తిస్తున్న నేపథ్యం లో ఏ–గ్రేడ్‌కు ఎవరిని ఎలా ఎంపిక చేస్తారనే విష యంపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే గ్రేడ్–2, 3 పంచాయతీ కార్యదర్శుల ఖాళీలు చాలా ఉన్నాయి.

– వై.హేమంత్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్, పంచాయతీ కార్యదర్శుల సంఘం

చిరుద్యోగుల ఆకలి కేకలు పట్టించుకోని ప్రభుత్వం



నిరాహార దీక్షలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్లు

కర్నూలు(సెంట్రల్): నాలుగు నెలలుగా వేతనాలు అందక కుటుంబాలతో పస్తులు ఉంటున్నామని తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహన డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తమ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. నగరంలోని ధర్నా చౌక్‌లో ఆంధ్రప్రదేశ్ తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రంగస్వామి అధ్యక్ష తన చేపట్టిన దీక్షను సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్ రాధాకృష్ణ, సీఐటీయూ న్యూసిటీ కార్యదర్శి సీహెచ్ సాయిబాబా, ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ ప్రారంభించారు. అంతకముందు డ్రైవర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరు తూ కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనం తరం అక్కడి నుంచి ర్యాలీగా వచ్చి నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం చిరుద్యోగుల ఆకలి కేకలను విస్మరిస్తోందన్నారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాల న్నారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయా లని, ప్రభుత్వ సెలవులను కూడా వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షులు పవన్‌కుమార్, కిరణ్, సురేష్, చిరంజీవి, కోశా ధికారి నరేంద్రరెడ్డి పాల్గొన్నారు.

396 మంది గైర్హాజరు

కర్నూలు సిటీ: పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం జరిగిన పరీ క్షలకు రెగ్యులర్ టెన్త్‌కు 603 మంది విద్యార్థులకు గాను 207 మంది విద్యార్థులు మాత్రమే హాజర య్యారు. 396 మంది గైర్హాజరయ్యారు. ఓపెన్ టెన్త్ పరీక్షకు 280 మందికిగాను 258 మంది హాజరు కాగా 22 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఓపెన్ ఇంటర్మీడియెట్ పరీక్షలకు 152 మందికిగాను 127 మంది హాజరుకాగా 25 మంది గైర్హాజరైనట్లు డీఈఓ కె.శామ్యూల్ తెలిపారు.

21 నుంచి యోగాంధ్ర మాసోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

కర్నూలు(సెంట్రల్): జూన్ 21న అంతర్జాతీయయోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21 నుంచి యోగాం ధ్ర మాసోత్సవాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో అంత ర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ జూన్ 21న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ప్రజలు యోగాలో పాల్గొందుకు అవసర మైన, అనువైన స్థలాన్ని గుర్తించాలని మునిసిపల్ కమిషనర్ రవీంద్రబాబు, అడిషినల్ ఎస్పీ హుస్సేన్ పీరాలను ఆదేశించారు. యోగాకు సంబంధించిన పాటలు, పెయింటింగ్, వ్యాసరచన పోటీలను పాఠ శాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లో నిర్వహించేం దుకు చర్యలు తీసుకోవాలని డీఈఓ శామ్యూల్‌పాల్, ఇంటర్మీడియట్ అధికారి(ఆర్ఐఓ) గురువయ్య శెట్టి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్‌ను ఆదేశించారు. ప్రజ లందరూ యోగాలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాల ని, వివరాలను రిజిస్ట్రేషన్ చేయించాలని సూచిం చారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ శాంతి కళ, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు రమణారెడ్డి, నాగ శివలీల పాల్గొన్నారు.

శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.79 కోట్లు



హుండీ కానుకలు లెక్కిస్తున్న భక్తులు

మంత్రాలయం: రాఘవేంద్ర స్వామి మఠానికి మే నెలకు సంబంధించి రూ. 3,79,10,455 ఆదాయం సమకూరినట్లు ఏఏఓ మాధ వ శెట్టి తెలిపారు. మొత్తం 28 రోజులకు ఈ ఆదాయం వచ్చిందన్నారు.ఇందులో నగదు రూపంలో రూ.3, 66,88,595.. నాణేల రూపంలో రూ.12,21,860 ... అలాగే 74 గ్రాముల బంగారం, 1,830 గ్రాముల వెండి సమకూరినట్లు వివ రించారు. హుండీ లెక్కింపు మంగళవారంతో ముగి సిందని శ్రీమఠం అధికారులు తెలిపారు.

ఇన్‌పుట్ సబ్సిడీలో అడ్డగోలుగా కోత

7,751 మంది రైతులకు అన్యాయం

- జిల్లా నివేదికను పట్టించుకోని కమిషనరేట్ అధికారులు
- ఇన్‌పుట్ సబ్సిడీ రూ.25.57 కోట్లకు తగ్గింపు

కర్నూలు(అగ్రికల్చర్): 2024–25 రబీ కరువు మండ లాల ఇన్‌పుట్ సబ్సిడీలో భారీగా కోత విధించడంతో వేలాది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏకంగా 7,751 మంది రైతులు ఇన్‌పుట్ సబ్సిడీకి దూరమ య్యారు. కూటమి ప్రభుత్వం కర్నూలు రూరల్, కర్నూలు అర్బన్, కల్లూరు, కోడుమూరు, గూడూరు, ఓర్వకల్, మద్దికెర, వెల్దుర్తి, ఆస్పరి, పత్తికొండ మం డలాలను కరువు ప్రాంతాలుగా గుర్తించింది. ఈ మం డలాల్లో వ్యవసాయ అధికారులు సుదీర్ఘంగా సర్వే చేసి ఎస్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ నామ్స్ ప్రకారం ఇన్ పుట్ సబ్సిడీకి నివేదిక పంపారు. అయితే ఈ నివే దికను గుంటూరులోని వ్యవసాయశాఖ కమిషన రేట్‌లో వడిపోసి రైతులను, దెబ్బతిన్న భూముల విస్తీ ర్ణాన్ని గణనీయంగా తగ్గించడం పట్ల సర్వత్రా ఆం దోళన వ్యక్తమవుతోంది. కరువు మండలాల్లో 33,738 మంది రైతులు 34,628.315 హెక్టార్లలో పంటలునష్ట పోయారు. ఆ మేరకు రైతులకు రూ.34 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల కావాల్సి ఉంది. అయితే కమిషనరే ట్‌లో కోత కోసి ఇన్‌పుట్ సబ్సిడీని రూ.25.57 కోట్లకు కుదించారు. కమిషనరేట్ అధికారులు అడ్డంగా కోత కోయడంతో 7,751 మంది కరువు రైతులకు మొండి చేయి చూపడం గమనార్హం.

రూ.1.80 కోట్లతో ఉల్లి వ్యాపారి పరారీ

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉల్లి వ్యాపారి వెంకట్రాముడు కమీషన్ ఏజెంట్లను నిలువునా ముంచినట్లు తెలు స్తోంది. మార్కెట్ కమిటీ నుంచి ఉల్లి ట్రేడర్ లైసెన్స్ పొంది మార్కెట్ యార్డుకు వచ్చిన కమీషన్ ఏజెంట్ల ద్వారా రైతుల నుంచి ఉల్లి కొనుగోలు చేస్తున్నారు. పంటలు తెచ్చిన రైతులకు ఏ రోజుకారోజు కమీషన్ ఏజెంట్లు నగదు చెల్లిస్తారు. కొనుగోలు చేసిన వ్యాపారి కమీషన్ ఏజెంట్లకు 15 రోజులకు ఇవ్వాల్సి ఉంది. ఉల్లి వ్యాపారి నంది ఆనియన్స్ పేరుతో ట్రేడర్ లైసెన్స్ తీసుకొని ఈ ఏడాది ఫిబ్రవరి వరకు ఉల్లి కొనుగోలు చేశారు. ఆ తర్వాత నుంచి కనిపిం చడం లేదు. ఇంట్లో లేకపోవడం, ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో మోసపోయినట్లు కమీషన్ ఏజెం ట్లు నిర్ధారణకు వచ్చారు. 63 మంది కమీషన్ ఏజెం ట్లకు రూ.1.80 కోట్ల వరకు ఎగనామం పెట్టినట్లు తెలుస్తోంది. ఉల్లి వ్యాపారి పరారవడం మార్కెట్ యార్డులో తీవ్ర కలకలం రేపింది.

మళ్లీ పడిగాపులే!

రేషన్ బండ్ల తొలగింపునకు ప్రభుత్వ నిర్ణయం

- జీవనోపాధి కోల్పోనున్న 409 మంది ఆపరేటర్లు, 409 మంది హెల్పర్లు
- మళ్లీ రేషన్ దుకాణాలకు క్యూ కట్టాల్సిన పరిస్థితి



కర్నూలు నగరంలో ఎండీయూ వాహనం ద్వారా రేషన్ సరుకులు తీసుకుంటున్న ప్రజలు (ఫైల్)

కర్నూలు(సెంట్రల్): గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో పేదలకు నిత్యావసరాలను డోర్ డెలివరీ చేయాలని ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎండీయూ వాహనాలకు కూటమి సర్కార్ మంగళం పాడింది. జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల్లోనే బియ్యం, ఇతర నిత్యావసరా లను ఇవ్వాలని మంత్రుల సబ్ కమిటీ నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంతో ఇకపై ప్రజలే రేషన్ షాపులను వెతుక్కుంటూ కిలోమీటర్ల దూరం వెళ్లక తప్పని పరిస్థి తి. ప్రభుత్వ నిర్ణయంపై ప్రజలతో పాటు ఎండీయూ వాహనాల ఆపరేటర్లు, హెల్పర్లు భగ్గుమంటున్నారు.


మళ్లీ రేషన్ దుకాణాల వద్ద పడిగాపులే..

కర్నూలు జిల్లాలో 6,34,631 రేషన్ కార్డులు ఉన్నాయి. ఆయా కార్డుల్లో 12.65 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇందులో పేద, మధ్యతరగతి ప్రజలే అధికం . 2021 ఏప్రిల్ ఒకటో తేదీకి ముందు వరకు రేషన్ షాపుల ద్వారా ప్రజలు సరుకులను పొందేవారు. అయితే కొన్ని గ్రామాల్లో షాపులు లేకపోవడం, పట్ట ణాల్లో కిలోమీటర్ల దూరంలో రేషన్ చౌకధరల దుకా ణాలు ఉండడంతో సరుకుల కోసం ఇబ్బంది పడాల్సి వచ్చేది. అంతేకాక గంటల కొద్దీ వేచి చూడక తప్పని పరిస్థితి. డీలర్లు ఎప్పుడు వస్తే అప్పుడు సరుకులను తీసుకోవాల్సి ఉండేది. తూకాల్లో మోసం చేయడం, నిలదీస్తే అసలు బియ్యమే వేయని ఘటనలు కోకొ ల్లలు. ఈక్రమంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల ఇళ్లకు డెలివరీ ద్వారా నిత్యావసరాలను సర ఫరా చేయాలని నిర్ణయించారు. ఎండీయూ వాహనాల ద్వారా ఇంటికే సరుకులను అందించేలా చర్యలు తీసు కున్నారు. ఎంతో సౌకర్యంగా, వ్యయప్రయాసలు తగ్గడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అయితే గత ప్రభుత్వ నిర్ణయాలను అక్కసుతో వ్యతిరేకిస్తున్న కూటమి ప్రభుత్వం తాజాగా ఎండీయూ వాహనాలను అర్ధాంతరంగా తొలగించింది. మళ్లీ రేషన్ దుకాణాల ద్వారానే నిత్యావసరాలను సరఫరా చేయాలనే నిర్ణ యించడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది.

రోడ్డున పడిన ఎండీయూ ఆపరేటర్లు, హెల్పర్లు


కర్నూలు జిల్లాలో 409 ఎండీయూ వాహనాలు ఉన్నా యి. ప్రతి వాహనానికి ఒక ఆపరేటర్, ఒక హెల్పర్ ఉం టారు. వీరికి నెలసరి వేతనం నడిపించేందుకు అయ్యే ఖర్చుల కోసం ప్రతి నెలా ప్రభుత్వం రూ.21 వేలు చెల్లి స్తుంది. ఇందులో రూ.3వేలు వాహనం కంతు, రూ.3వేలు పెట్రోల్, రూ.5వేలు హెల్పర్‌కు ఇస్తారు. మిగిలిన రూ.10 వేలు ఆపరేటర్ వేతనంగా జమ చేసు కుంటారు. ఈక్రమంలో ఎండీయూ వాహనాలను రద్దు చేయడంతో ఆపరేటర్లు, హెల్పర్లు రోడ్డున పడాల్సి వస్తోంది. వారి నోటి కాడి కూడును ప్రభుత్వం లాగేస్తోంది.

ఉపాధి కోల్పోతాం



నేను నాలుగేళ్ల నుంచి ఎం డీయూ వాహనాన్ని నడు పుకుంటూ జీవనం సాగిస్తు న్నా. ఈ.తాండ్రపాడు, గొం దిపర్ల ప్రజలకు ప్రతి నెలా 1–16 మధ్య బియ్యం, ఇతర సరుకులను పేదలకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి ఇస్తున్నాం . బండి ద్వారా నాకు, నా హెల్పర్‌కు జీవనోపాధి లభిస్తోంది. బండ్లను నిలిపివేస్తే ఉపాధిని కోల్పోయి రోడ్డున పడుతాం. – నవీన్‌రాజు, ఈ.తాండ్రపాడు, కర్నూలు రూరల్ మండలం

మేము రోడ్డున పడతాం



ఎండీయూ వాహనాల ద్వా రా ఉపాధిని పొందుతు న్నాం . పేదలకు రేషన్ సరు కులు ఇస్తుంటే సంతోషంగా ఉం టోంది. ఈ బండి ద్వారా నెలకు రూ.10వేల ఆదాయం వస్తుంది. అది లేకపోతే మేం రోడ్డున పడతాం. ప్రభుత్వం మరోసారి ఆలోచన చేయాలి. మా జీవి తాలను రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదు.

– సురేంద్రబాబు, బళ్లారి చౌరస్తా ఏరియా, కర్నూలు

183 మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు

కర్నూలు(అర్బన్): జిల్లాలో నిర్దేశిత గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బా షా హెచ్చరించారు. మంగళవారం ఆయన కలెక్ట రేట్ నుంచి హౌసింగ్, యోగాంధ్ర క్యాంపెయిన్, ఉపాధి హామీ పథకం, ప్రభుత్వ సేవలపై ప్రజాభి ప్రాయం తదితర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివి జన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల రోజులుగా ఇళ్ల నిర్మాణాల్లో జీరో పనితీరు కనబరిచిన 183 మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. జిల్లాలో జూన్ 12 నాటికి నిర్దేశించిన లక్ష్యం 11,706 ఇళ్లలో ఇప్పటి వరకు 6,486 ఇళ్లను పూర్తి చేశారన్నారు. పెండింగ్ గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. వెనుకబడిన మండలాల ఎంపీడీఓలతో మాట్లాడుతూ వచ్చే వారం నాటికి పురోగతి చూపక పోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశం లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, డీఆర్ఓ వెం కటనారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, జెడ్పీ సీఈఓ జి.నాసరరెడ్డి, డీపీఓ భాస్కర్ పాల్గొన్నారు.



మాధవరం బ్రిడ్జి వద్ద నదీ ప్రవాహం

ఉద్ధృతంగా ప్రవహిస్తున్న తుంగభద్ర

మంత్రాలయం రూరల్ కర్ణాటకలోని శివమొగ్గ, ఆగుంబే, తీర్థనహళ్లి, వరనాడు తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో తుంగభద్ర నదికి వరద పెరుగుతోంది. మంగళవారం మం త్రాలయం మండలంలోని మాధవరం బ్రిడ్జి వద్ద తుంగభద్ర నది నిండుగా ప్రవహిస్తుంది. నదీ ప్రవాహం పెరగడంతో మంత్రాలయంలో భక్తుల సందడి నెలకొంది.

క్లుప్తంగా

మైనింగ్ అధికారుల దాడులు

కొలిమిగుండ్ల: బెలుం శింగవరం శివారులో మంగళవారం మైనింగ్ అధికారులు స్థానిక పోలీసుల సాయంతో దాడులు చేశారు. కొద్ది రోజులుగా వైఎస్సార్‌సీపీ నాయకులను టార్గెట్ చేసుకుని దాడులు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా బెలుం శింగవరం వైఎస్సార్‌సీపీ నేత పేరం రాంశంకర్‌రెడ్డికి చెందిన ప్రొక్లెయినర్, టిప్పర్‌ను మైనింగ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇతరులకు చెందిన గని వద్ద పని చేయకపోయినా నిలిపి ఉన్న వాహనాలను ఉద్దేశపూర్వకంగా వచ్చి కేసు నమోదు చేశారని రాంశంకర్‌రెడ్డి ఆరోపించారు. కూటమి నాయకుల ఒత్తిళ్లతో మైనింగ్ అధికారులు పథకం ప్రకారం వచ్చి దాడులు చేశారు. చుట్టు పక్కల గనులు జరుగుతున్నా ఎక్కడికి వెళ్లకుండా రాంశంకర్‌రెడ్డికి చెందిన వాహనాలు టార్గెట్ చేశారని గ్రామస్తుల్లో చర్చ జరుగుతోంది. ప్రొక్లెయినర్, టిప్పర్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉంచారు.

గుండె పోటుతో హెడ్‌కానిస్టేబుల్ మృతి


మృతిచెందిన హెడ్‌కానిస్టేబుల్ లింగమూర్తి

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలోని కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో విధులు నిర్వసిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ లింగస్వామి (52) మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. ఎస్‌బీఐ కాలనీలో నివాసముంటున్న లింగస్వామి పని నిమత్తం గోపాల్‌నగర వీధికి వెళ్లి తిరిగి వస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలారు. స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేలోగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

అగ్రికల్చర్ అసిస్టెంట్‌కు తీవ్రగాయాలు

ఓర్వకల్లు: ఆగివున్న లారీని స్కూటర్ ఢీకొన్న ప్రమాదంలో నన్నూరు సచివాలయం- 2 అగ్రికల్చర్ అసిస్టెంట్ ముకుందప్రియ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు.. నన్నూరు సమీపంలోని రాగమయూరి వద్ద కర్నూలు-కడప జాతీయ రహదారిపై కడప జిల్లాకు చెందిన డ్రైవర్ మల్లేశ్వరరెడ్డి తన లారీని నిలిపి ఉన్నాడు. అదే సమయంలో నన్నూరు సచివాలయం-2 అగ్రికల్చర్ అసిస్టెంట్ ముకుందప్రియ స్కూటీపై వస్తూ లారీని ఢీకొంది. ప్రమాదంలో ముకుందప్రియ తలకు బలమైన రక్తగాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి తండ్రి రుక్మాంగదరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్‌ఐ సునీల్‌కుమార్ తెలిపారు.

గంజాయి విక్రేతలకు జైలు, జరిమానా


ముద్దాయిలను జైలుకు తరలిస్తున్న పోలీసులు

డోన్ టౌన్: నలుగురు గంజాయి విక్రేతలకు ఐదేళ్ల జైలు శిక్షతోపాటు రూ.25 వేల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా మొదటి అదనపు సెషన్స్ జడ్జి కమలాదేవి మంగళవారం తీర్పు వెలువరించినట్లు డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. చిగురమానుపేటకు చెందిన ఎరుకలి కావడి మురళి, సూరి, తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా బాన్సువాడకు చెందిన ఎరుకలి పూసల శివ కుమార్, విశాఖపట్నం జిల్లా గొలుగొండకు చెందిన ఎరుకల మేకల శ్రీను 2018 డిసెంబరు 29న పట్టణ శివారులోని ఆంజనేయస్వామి గుడి సమీపంలో గంజాయితో పోలీసులకు పట్టుబడ్డారు. అప్పటి పట్టణ ఎస్‌ఐ సునీల్‌కుమార్ నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 1.2 కిలోల గంజాయి, ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడడంతో ముద్దాయిలకు న్యాయమూర్తి జైలుశిక్షతోపాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు డీఎస్పీ తెలిపారు.


కలసి మెలసి బతుకుదాం


తోడునీడ..


ఈ చల్లని వేళలో..


ఎగిరిపోతే..

విదేశీ అతిథులు.. కనువిందు!

విదేశీ అతిథులు వచ్చేశాయి. కర్నూలు మండలం గార్గేయపురం చెరువులో వాలిపోయాయి. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నేలపట్టు పులికాట్ సరస్సులో కనిపించే విదేశీ పక్షులు ఇక్కడ కూడా గుంపులు గుంపులుగా కనిపిస్తూ సందర్శకులను కనువిందు చేస్తున్నాయి. చెరువులో చేపలను ఆరగించి.. పక్కనే చెట్లపై సేద తీరుతున్న దృశ్యాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, కర్నూలు


చేప చిక్కితే బాగుండు..


అలా తిరిగొద్దాం..

హొళగుంద మండలంలో భారీ వర్షం


హొళగుందలో వర్షం కురుస్తున్న దృశ్యం


శ్రీరామంనగర్ క్యాంపులో ఇళ్లలోకి చేరిన నీరు

హొళగుంద: మండలంలో మంగళవారం సాయంత్ర ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో వీధులన్నీ జలమయమయ్యాయి. ఉరుముల శబ్దాలకు ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కొద్దిసేపు విద్యుత్ సరఫర నిలిచిపోయింది. హొళగుంద-మార్లమడికి మార్గంలో వేసిన కొత్త రోడ్డు కారణంగా ఎత్తు పెరిగి పక్కనే ఉన్న శ్రీరామంనగర్ క్యాంపు లోతట్టులో మిగిలిపోవడంతో వర్షపు నీరు ముంచెత్తాయి. కల్వర్టులు, డ్రైనేజీలు నిర్మించకపోవడంతో వర్షపు నీరు ముందుకెళ్లేందుకు దారిలేక ఇళ్లలోకి చేరడంతో క్యాంపు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అధికారులు కల్వర్టులు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆంధ్ర-కర్ణాటక సరిహద్దులో మార్లమడికి గ్రామం వద్ద ఉన్న వేదావతి (హగరి) నది ఉప్పొంగి ప్రవహిస్తోంది.

నిర్లక్ష్యానికి నిండుప్రాణం బలి

- విద్యుదాఘాతంతో బాలుడి మృతి


మృతిచెందిన నాగరాజు

సి.బెళగల్: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం బలైంది. ఈ ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. పోలకల్ గ్రామానికి చెందిన గొల్ల తిరుపాల్ కుమారుడు నాగరాజు (17) ఇంటర్ చదువుతున్నాడు. వేసవి సెలవులు కావడంతో పనులకు వెళ్తూ కుటుంబానికి ఆసరాగా ఉన్నాడు. గూడూరుకు చెందిన రైతు గౌండ లాల్‌బాషా పొలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫారం కొత్తలైన్ పనుల కోసం కాంట్రాక్టర్ శేఖర్ నాగరాజును తీసుకెళ్లాడు. లైన్‌మెన్ చంద్ర, కాంట్రాక్టర్ శేఖర్ నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ ట్రాన్స్‌ఫారం గూడూరు సబ్ స్టేషన్ పరిధిలోని జూల్‌కల్ ఫీడర్ కింద ఉందన్న ధ్యాస మరిచిపోయి.. పోలకల్ 11/33 సబ్‌స్టేషన్‌లో బ్రాహ్మణదొడ్డి ఫీడర్ లైన్ క్లియరెన్స్ (ఎల్‌సీ) తీసుకున్నారు. విద్యుత్ పనులు చేసేందుకు నాగరాజును స్తంభం ఎక్కించారు. తీగలు పట్టుకోవడంతో విద్యుదాఘాతానికి గురై కిందపడ్డాడు. స్థానికులు వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఈ విషయమై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పరమేష్ నాయక్, విద్యుత్ ఏఈ సుకుమార్ తెలిపారు.

శిశువు అపహరణకు యత్నం?

- పోలీసుల అదుపులో అనుమానితులు

కర్నూలు (టౌన్): శిశువును అపహరించేందుకు ఓ కుటుంబం యత్నించింది. స్థానికులకు అనుమానం రావడంతో వారిని నిలదీశారు. పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పోలీసుస్టేషన్‌కు తరలించారు. వివరాలు.. మంగళవారం సాయంత్రం స్థానిక వినాయక ఘాట్ వద్ద అనుమానిత వ్యక్తి శిశువుతో ఉన్నాడు. అటువైపుగా వస్తున్న ఆసుపత్రికి చెందిన మహిళా ఉద్యోగులు అనుమానంతో శిశువు గురించి ఆరా తీశారు. శిశువు తల్లి ఏదీ? ఎక్కడుంది? అని ప్రశ్నించడంతో ఆ వ్యక్తి పొంతనలేని సమాధానాలు చెప్పాడు. వారి అనుమానం బలపడి స్థానికులతో కలిసి నిలదీయగా ఆ వ్యక్తి శిశువు తల్లిని చూపిస్తానంటూ సెంట్రల్ ప్లాజా వరకు తీసుకెళ్లాడు. ఫోన్ చేశాడు. ఎవరూ రాలేదు. శిశువును అక్కడున్న మహిళకు ఇచ్చి తన భార్యను తీసుకొస్తానని చెప్పి వెళ్లాడు. అరగంట తరువాత ఓ మహిళను తీసుకొచ్చాడు. ఆమె తన బిడ్డ అని చెప్పినా అక్కడున్న వారికి నమ్మకం కలగలేదు. అనుమానంతో మహిళ భర్త పేరు చెప్పమని అడగ్గా వడ్డె నాగేంద్ర అని చెప్పింది. ఆసుపత్రి కేస్ షీట్‌లో భర్త పేరు విజయ్ అని ఉండటంతో వారు మూడవ పట్టణ పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారించినా సరైన సమాధానం రాకపోవడంతో పోలీసు స్టేషన్‌కు తరలించారు.

విచారణ చేస్తున్న పోలీసులు?

అనుమానితుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఆసుపత్రి రికార్డుల ప్రకారం సిబ్బందిని విచారణ చేశారు. అయినా సరైన సమాచారం లేకపోవడంతో పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య


మృతిచెందిన పెద్ద రంగన్న

కోడుమూరు రూరల్: గూడూరు మండలం మునుగాల గ్రామానికి చెందిన రైతు చాకలి పెద్ద రంగన్న (44) అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. రైతు పెద్ద రంగన్న తనకున్న ఎకరా పొలంతో పాటు మరో ఐదెకరాలు కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తూ జీవనం సాగించేవాడు. వ్యవసాయం కలిసి రాకపోవడం, వరుసగా నష్టాలే రావడంతో సుమారు రూ.12 లక్షలకు పైగా అప్పు చేశాడు. వాటిని తీర్చే మార్గం లేక మంగళవారం మధ్యాహ్నం పొలం వద్ద పురుగు మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కోడుమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందిన డాక్టర్లు నిర్ధారించారు. రైతు పెద్ద రంగన్నకు భార్య సునీతతో పాటు, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు గూడూరు ఎస్‌ఐ తిమ్మయ్య తెలిపారు.

ఏఓ పోస్టులకు చాటుమాటు వేలం?

- కల్లూరు ఏఓకు రూ.20 లక్షలు, ఆదోని ఏఓకు రూ.30 లక్షల వరకు డిమాండ్
- ముడుపుల మూటలతో అధికార పార్టీ నేతల చుట్టూ వ్యవసాయాధికారుల ప్రదక్షిణలు
- ఎవరు ఎక్కువ ఇస్తే వారికేనంటూ తెగేసి చెబుతున్నట్లు ఆరోపణలు

కర్నూలు(అగ్రికల్చర్): బహిరంగ వేలం విన్నాం కానీ.. ఈ చాటుమాటు వేలం ఏమిటనే కదా అనుమానం. ఈ కూటమి ప్రభుత్వంలో ఏఓ పోస్టులకు జరుగుతున్న అనధికార వేలంపాటలను చాటుమాటు వేలం అంటారన్నమాట. కల్లూరు, ఆదోని మండలాల వ్యవసాయ అధికారి పోస్టుల కోసం డిమాండ్ పెరగడంతో కూటమి నేతలు ఎవరు ఎక్కువ సమర్పించుకుంటే వారికే నంటూ బేరం పెడుతున్నట్లు సమాచారం. కల్లూరు/ఆదోని ఏఓ పోస్టుకు ఒక వ్యవసాయ అధికారి తెలంగాణ ముఖ్యమంత్రి నుంచి సిఫార్స్ చేస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఈ రెండు మండలాల పరిధిలో విత్తన, పురుగు మందులు, ఎరువుల కంపెనీలు ఉన్నాయి. వందలాది మంది డీలర్లు ఉన్నారు. అనధికార వ్యాపారాలు కూడా జరుగుతున్నాయి. తనిఖీల పేరుతో కాసుల మూటలు సంపాదించుకోవచ్చనే దురాశతో కొందరు పావులు గదుపుతున్నట్లు సమాచారం. కల్లూరు ఏఓ పోస్టు కోసం రూ.20 లక్షలు, ఆదోని ఏఓ పోస్టు కోసం రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఇచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. కాగా వ్యవసాయ శాఖలో రెండు, మూడు గ్రూపులు ఉన్నాయి. ఆయా గ్రూపులు సమావేశమై కల్లూరు, ఆదోని మండలాలను దక్కించుకోవడంపై దృష్టి సారించారు. కల్లూరు ఏఓ పోస్టును ఓ మహిళా వ్యవసాయ అధికారి ఆశించి ముడుపుల మొత్తం భారీగా ఉండటంతో వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. కాగా కొందరు ముడుపుల మూటలతో అధికార పార్టీ నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కల్లూరులో టీడీపీ నేతలు, ఆదోనిలో బీజేపీ నేతలతో ముడుపులతో పోస్టింగ్‌ల కోసం ఎవ్వరికి వారు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. రూ.లక్షల్లో ముడుపులు ఇచ్చుకుని ఏఓగా నియమితులైన అధికారి ప్రజా సేవలను తుంగలో తొక్కి వసూళ్లపైనే దృష్టి సారించక ఏం చేస్తారని పలువురు చర్చించుకుంటున్నారు.

ప్రారంభానికి ముందే శిథిల ‘బడి’

- రూ.5 కోట్ల వ్యయంతో మోడల్ స్కూల్ నిర్మాణం
- ఏళ్ల తరబడి సాగుతున్న పనులు
- నాణ్యత కొరవడి ప్రారంభానికి ముందే పగుళ్లు


నత్తనడకగా సాగుతున్న పాఠశాల భవన నిర్మాణ పనులు

నంద్యాల(అర్బన్): అధికారుల అలసత్వం.. కాంట్రాక్టర్ల అవినీతి దాహం వెరసి ఆదర్శ పాఠశాల నిర్మాణంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఓ వైపు నిర్మాణం కొనసాగుతుండగా.. మరో వైపు నాణ్యత కొరవడి చేసిన పనులు పగుళ్లు బారుతున్నాయి. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాఠశాలలు, హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేసింది. పాత భవనంలో కొనసాగుతున్న నంద్యాల మోడల్ స్కూల్ భవన నిర్మాణానికి 2021లో రూ.5 కోట్లు నిధులు మంజూరు చేసింది. అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ మంత్రులు అనిల్‌కుమార్‌యాదవ్, బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డిలు మిట్నాల గ్రామ సమీపంలో మోడల్ స్కూల్ పాఠశాల, హాస్టల్, మరుగుదొడ్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కాగా హాస్టల్ భవనం పూర్తి కాగా పాఠశాల భవన నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు అటకెక్కాయి. రూ.2.26 కోట్లతో హాస్టల్ భవన నిర్మాణ పనులను కాంట్రాక్టర్ పూర్తి చేసి మమ అనిపించారు. తర్వాత అదే ప్రాంతంలో స్వచ్ఛ భారత్ కింద రూ.60 లక్షల వ్యయంతో 42 మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభమై నాసిరకం పనులతో పూర్తి చేశారు. పాఠశాల హాస్టల్ భవన నిర్మాణాల్లో కాంట్రాక్టర్లు నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఏదో రకంగా పనులు పూర్తి చేసి బిల్లులు మంజూరు చేయించుకుందామనే తపన తప్ప నాణ్యతకు ప్రాధాన్యతను ఇవ్వలేదు. గదుల నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత తనిఖీలకు వచ్చిన అధికారులు సైతం చేతి వాటాన్ని ప్రదర్శించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కింద రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన మరుగుదొడ్లు తోస్తే పడిపోయేలా ఉంది. 42 మరుగుదొడ్ల నిర్మాణాల్లో నాణ్యత కొరవడింది. లెట్రిన్ సీట్లు, తలుపులు, సింక్‌ల ఏర్పాటులోనూ నాణ్యత లేకుండా పోయింది. మరుగుదొడ్ల ప్రాంతంలో ఏర్పాటు చేసిన సిమెంట్ రహదారి పగుళ్లు ఇచ్చి నాణ్యతను వెక్కిరిస్తోంది. గ్రామానికి దూరంగా ఉండటం, మరుగుదొడ్లకు కాపలాదారులు లేకపోవడంతో శిథిలావస్థకు చేరాయి.


2021 నాటి నిర్మాణ పనులకు సంబంధించిన శిలాఫలకం


ఏడాది క్రితం మరో భవనానికి పునాదులు తీసిన దృశ్యం

ఐదేళ్లలో ఒక్క భవనం పూర్తి

నంద్యాల మండలానికి 2018లో మోడల్ స్కూల్ మంజూరు కాగా ప్రస్తుతం స్థానిక క్రాంతినగర్ సమీపంలో ఉన్న పట్టుపరిశ్రమ శాఖకు చెందిన పాత భవనంలో తాత్కాలికంగా ఆ పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఏడేళ్లు అవుతున్నా అందులోనే విద్యార్థుల చదువులు కొనసాగుతున్నాయి. భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు భయాందోళనల మధ్య విద్యను అభ్యసించాల్సి వస్తోంది. 2021లో రూ.5 కోట్ల వ్యయంతో నూతన భవనం మంజూరు కాగా మిట్నాల సమీపంలో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఐదేళ్లవుతున్నా పనులు పూర్తి కాకపోవడం, విద్యార్థుల ఇబ్బందులు జిల్లా కలెక్టర్ రాజకుమారి దృష్టికి వెళ్లాయి. వెంటనే స్పందించిన కలెక్టర్ అదనపు నిధులు వెచ్చించి వచ్చే విద్యాసంవత్సరంలోగా పాఠశాల భవన నిర్మాణాలు పూర్తి కావాలంటూ ఆదేశాలు జారీ చేసారు. నాలుగు భవనాలు నిర్మాణం కావాల్సి ఉండగా ఇప్పటికీ ఒక్క భవనం నిర్మాణ పని మాత్రమే అరకొరగా జరుగుతోంది. మిగిలిన మూడు భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తవుతాయోలేదోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

సమస్యలతో సతమతం



నంద్యాల మండలానికి మోడల్ స్కూల్ మంజూరుకు ఎంతో శ్రమ పడ్డాం. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి మోడల్ స్కూల్ మంజూరుకు ఎంతో కృషి చేశారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతోనే పాఠశాల భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగాయి. క్రాంతినగర్‌లోని పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయ పాత భవనాల్లో విద్యార్థుల చదువులు అగమ్యగోచరంగా ఉన్నాయి. భవన నిర్మాణాలు పూర్తి చేయాలంటూ కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చినా ప్రయోజనం లేకుండా పోయింది. జిల్లా కలెక్టర్ స్పందించి సకాలంలో భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలంటూ ఆదేశాలు జారీ చేయడం ఆనందంగా ఉంది.

– ప్రభాకర్, ఎంపీపీ, నంద్యాల మండలం


అసంపూర్తిగా ప్రారంభించిన హాస్టల్ భవనం


స్వచ్ఛభారత్ కింద ఏర్పాటైన మరుగుదొడ్లు


మరుగుదొడ్లలో నాణ్యత కొరవడిన దృశ్యం

బైకులు ఢీ.. ముగ్గురికి గాయాలు

గోనెగండ్ల: రెండు బైకులు ఢీకొనడంతో ఒకరికి తీవ్రగాయాలు కాగా ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాలు.. గంజిహళ్లి గ్రామానికి చెందిన హనుమంతు, పంపన్న మంగళవారం ఉదయం గోనెగండ్లకు బైకుపై వెళ్లారు. మధ్యాహ్నం స్వగ్రామానికి తిరుగుపయనమయ్యారు. అదే సమయంలో అయ్యకొండ గ్రామానికి చెందిన రంగస్వామి సొంత పనుల నిమిత్తం గోనెగండ్లకు బైకుపై బయలుదేరాడు. ఎల్లెల్సీ సమీపంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో రంగస్వామి తలకు తీవ్ర గాయమైంది. హనుమంతు, పంపన్నకు స్వల్పగాయాలయ్యాయి. రంగస్వామికి గోనెగండ్ల ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు.